జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
నల్లగొండ
సూర్యాపేట - యాదాద్రి భువనగిరి
శనివారం 25-7-2026 www.prajajyothinews.com పేజీలు : 8





# దళిత నియోజకవర్గాలపై మీ పెత్తనం చెల్లదు...ఖబర్దార్

- మంత్రి కోమటిరెడ్డి, ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డిపై ఎమ్మెల్యే మందుల సామెల్ ఘాటు
- తుంగతుర్తి గురించి మాట్లాడే నైతిక హక్కు మీకు లేదు
- ముందు నీ మునుగోడు మురికిని చూసుకో
- నా హక్కులను హరిస్తే అధిష్టానానికి ఫిర్యాదు చేస్తా
- నా డప్పు మోగుద్ది.. నా చిర్ర మోగుద్ది.. నా పని కత్తులు లేస్తాయి ఖబర్దార్
- ఎస్టిలకు యాదవులకు మంత్రి పదవులు ఇవ్వాలి
- బడుగు వర్గాలే కాంగ్రెస్ పార్టీకి వెన్నెముక
- టీపీసీసీ నియమించిన మండల అధ్యక్షులే కొనసాగుతారు

2 లో..

తుంగతుర్తి,(తిరుమలగిరీ), జూలై 24,(ప్రజా జ్యోతి): దళిత నియోజకవర్గం మీ పెత్తనం ఖబర్దార్ అని కోమటిరెడ్డి బ్రదర్స్ పై తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్ ఘాటు వ్యాఖ్యలు చేశారు.తిరుమలగిరిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డిపై ఎమ్మెల్యే సామెల్ తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. తుంగతుర్తి నియోజకవర్గ రాజకీయాలపై వ్యాఖ్యానించే నైతిక హక్కు వారికి లేదని స్పష్టం చేశారు.తుంగతుర్తి నియోజకవర్గం గురించి గాంధీభవన్‌లో మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు హాస్యాస్పదమని మండిపడ్డారు. “మునుగోడు ఎమ్మెల్యేకు నా నియోజకవర్గంతో ఏం సంబంధం ఉంది? ముందు నీ మునుగోడు సమస్యలు, నీ .. మునుగోడు మురికిని చూసుకో. బీజేపీ నుంచి వచ్చిన నీతో పాటు వచ్చిన నాయకులకే మండల పార్టీ అధ్యక్ష పదవులు ఇప్పించలేకపోయావన్నారు.కాంగ్రెస్ పార్టీ గురించి మాట్లాడే అర్హత నీకు లేదు” అంటూ ఘాటుగా స్పందించారు.మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తన నియోజకవర్గంలో ప్రోటోకాల్‌ను ఉల్లంఘించారని ఆరోపించిన ఎమ్మెల్యే సామేలు, దీనిపై పార్టీ అధిష్టానానికి ఫిర్యాదు చేస్తాననీ హెచ్చరించారు.

## దామరచర్ల నాగుల చెరువు కబ్జాలపై
# లోకాయుక్త కన్నెర్ర

- ప్రత్యేక బృందం క్షేత్రస్థాయి విచారణ
- మాయం అయిన 30.13 ఎకరాలు ప్రభుత్వ ఆధీనం లోకి తేవాలి
- ఆగస్టు16 లోగా 95.27గుంటల శిఖం భూమి
- సమగ్ర నివేదికను సమర్పించాలని అధికారులకు ఆదేశాలు



మిగతా 5లో...

# ‘ప్రజా జ్యోతి’ కథనానికి స్పందన

- వక్ఫ్ భూమిలో అక్రమ ప్లాట్లు ఏర్పాటు చేస్తే క్రిమినల్ కేసులు
- వెంచర్ ఏర్పాటు చేస్తున్న ప్రాంతాన్ని పరిశీలించిన రెవెన్యూ బృందం
- అనధికార ప్లాట్లు కొని మోసపోవద్దు: ఆర్ఐ బాణాల రాంరెడ్డి



3 లో..

చౌటుప్పల్, జూలై 24 (ప్రజా జ్యోతి): ‘అనుమతులొద్దు.. ఆమోదాలొద్దు!’ శీర్షికన ‘ప్రజా జ్యోతి’ దినపత్రికలో బుధవారం ప్రచురితమైన పరిశోధనాత్మక కథనం రెవెన్యూ వర్గాల్లో తీవ్ర ప్రకంపనలు సృష్టించింది. కొయ్యలగూడెం గ్రామ పంచాయతీ పరిధిలోని సర్వే నంబర్లు 524, 525లలో ఉన్న సుమారు 2 ఎకరాల 10 గుంటల విలువైన ‘వక్ఫ్ బోర్డు’ భూమిని ప్లాట్లుగా మార్చేందుకు ఎలాంటి అనుమతులు లేకుండా రాత్రికి రాత్రే స్థలాన్ని చదును చేస్తున్న వైనంపై పత్రిక కథనం వెలువడటంతో అధికారులు ఒక్కసారిగా అప్రమత్తమయ్యారు. సమాచారం అందుకున్న వెంటనే రెవెన్యూ ఇన్స్‌పెక్టర్ (ఆర్ఐ) బాణాల రాంరెడ్డి శుక్రవారం ఆయా సర్వే నంబర్ల వద్దకు చేరుకుని క్షేత్రస్థాయి విచారణ చేపట్టారు.






4 లో..

## వర్షాలు కురవాలని
# ప్రత్యేక ప్రార్ధనలు

- పంట పొలాల్లో ముస్లిం సోదరుల ప్రత్యేక నమాజ్

## ప్రతి ఒక్కరూ మొక్కను నాటి సంరక్షించాలి

**- చైర్ పర్సన్ తిరుపతమ్మ సుధీర్**



**నడిగూడెం ,జులై 24, ప్రజా జ్యోతిః**
ప్రతి ఒక్కరూ ఒక మొక్కను నాటి సంరక్షించే బాధ్యతను తీసుకోవాలని కోదాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ వేపూరి తిరుపతమ్మ సుధీర్ కోరారు. శుక్రవారం నడిగూడెం మండల కేంద్రంలో వనమోత్సవ కార్యక్రమం సందర్భంగా మొక్కలు నాటిన అనంతరం మాట్లాడుతూ అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మల్సూర్ నాయక్,సర్పంచ్ దున్నా శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి యలక ఉమారాణి,వార్డు సభ్యులు బాణాల సతీష్ కుమార్, కాసాని మాధవి గోపీనాథ్,షేక్ నాజియా రియాజ్,కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ గుండు శ్రీను,నాయకులు పందిరి వెంకటరెడ్డి,చిల్లంచర్ల సత్యనారాయణ,శ్రీరాములు శ్రీనివాస్,పల్లపు గోపాల్,దున్నా రవి,ఫీల్డ్ అసిస్టెంట్ పద్మ,ఉపాధి కూలీలు అభిమన్యు,వీరమ్మ, సుక్కమ్మ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## మండల పార్టీ ఆధ్వర్యంలో కేటీఆర్ బర్త్ డే సెలబ్రేషన్స్



**నూతనకల్, జూలై 24 (ప్రజా జ్యోతి):**బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు జన్మదిన వేడుకలను శుక్రవారం మండల కేంద్రంలో మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మున్న మల్లయ్య యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేకులు కట్ చేసి,స్వీట్లు పంపిణీ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఆసుపత్రిలోని రోగులకు పండ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేటీఆర్ ఆయురారోగ్యాలతో దీర్ఘాయుష్ పొందాలని, ప్రజాసేవలో మరిన్ని మైలు రాళ్లను సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి బత్తుల సాయిలు గౌడ్, మాజీ పిఎసిఎస్ చైర్మన్ కనకటి వెంకన్న, సర్పంచులు మహేశ్వరం మల్లికార్జున్, గాడుదుల లింగరాజు యాదవ్, గుగులోత్ కొటేష్ నాయక్, నాయకులు చూడి లింగారెడ్డి, కప్పల రామ్మూర్తి,రేసు వెంకటేశ్వర్లు,బత్తుల విద్యాసాగర్,కనకటి మహేష్, బత్తుల విజయ్ కుమార్, దేశపంగు మధు తదితరులు పాల్గొన్నారు.

## బెల్ట్ షాపుల వద్ద సి సి కెమెరాలు పెట్టాలి

**- ఎస్సై లచ్చి రెడ్డి**



**మోతె జులై 24( ప్రజా జ్యోతి ):**మండల కేంద్రంలో పోలీసు స్టేషన్ ఆవరణలో బెల్ట్ షాపు నిర్వాహకులతో ఎస్సై బి లచ్చి రెడ్డి మాట్లాడుతూ..... గ్రామాలలో జరుగుతున్న అసంగీక చర్యలకు బెల్ట్ షాపులు కేంద్రాలు గా నిలుస్తున్నాయని యస్ ఐ అన్నారు రాత్రి వేళలో తప్ప తాగి బెల్ట్ షాపులలో ఘర్షణ పడుతూ గ్రామాలలో అశాంతిని నెలకొలపుతున్నారని దోపిడీలు దొంగతనాలు జరిగితే ఎలాంటి సాక్ష్యా దారాలు లేకుండా దొషులను పట్టుకోవడానికి అవకాశం లేకుండా పోతున్నదని తేల్చి చెప్పారు తాగిన మైకం తొ చేసే ప్రతి ఘర్షణ కు బెల్ట్ షాపు యజమానలు ఏమి చెప్పిన చెల్లదని తప్పకుండ సి సి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని కోరారు ఈ కార్యక్రమం లో ఏఎస్ఐ మల్లయ్య సిబ్బంది ఆయా గ్రామాల బెల్ట్ షాపు నిర్వాహకులు పాల్గొన్నారు.

# ఓటరు జాబితా పరిశీలనలో చురుకుగా ఉండాలి : ముత్తినేని వీరయ్య

**- కాంగ్రెస్ బీఎల్ఏలకు ఎస్ఐఆర్ అవగాహన కార్యక్రమం**



**చింతలపాలెం, జూలై 24 (ప్రజా జ్యోతి):**
ఓటరు జాబితా పరిశీలనలో చురుకుగా పనిచేయాలని రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్ ముత్తినేని వీరయ్య అన్నారు. చింతలపాలెం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ బిఎల్ఏ లకు శుక్రవారం ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మాట్లాడుతూ ప్రతి అర్హత కలిగిన పౌరుడి పేరు ఓటరు జాబితాలో నమోదు అయ్యేలా, అనర్హుల పేర్లు తొలగించేలా బీఎల్ఏలు క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా పనిచేయాలని సూచించారు. ప్రజలకు అవసరమైన దరఖాస్తు ఫారాలు, నమోదు ప్రక్రియ, గడువులపై అవగాహన కల్పించి, అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించేందుకు కృషి చేయాలని కోరారు. ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ ప్రక్రియను విజయవంతం చేయడంలో బీఎల్ఏల పాత్ర కీలకమని పేర్కొంటూ, ఇంటింటికీ వెళ్లి ప్రజలకు సహకారం అందించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి దోర్నల గోవిందరెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ నందిరెడ్డి ఇంద్రారెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ వేములూరి రంగాచారి, మల్లెల నాగిరెడ్డి, టీజేఎస్ వెంకటరెడ్డి, మండల ఎస్ఐఆర్ కోఆర్డినేటర్లు కరణం హనుమయ్య, ఉస్తేల సంతోష్ రెడ్డి, బీఎల్ఏలు పాల్గొన్నారు.

# అంగన్వాడి కేంద్రంతో పాటు పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శ్రీకారం

**-వర్ధమానుకోటలో రూ.23 లక్షలతో అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభం**

**-అంగన్వాడి, ఆరోగ్య కేంద్రం వాటర్ -ప్లాంట్ ప్రారంభించిన ఎమ్మెల్యే**

**-చిన్నారులకు దుస్తుల పంపిణీ- ఆరు గ్యారంటీలతో ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం.ఎమ్మెల్యే**



**నాగారం జూలై 24 ప్రజా జ్యోతిః**
నాగారం మండలంలోని వర్ధమానుకోట గ్రామంలో ఎమ్మెల్యే మందుల సామెల్ పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించారు. ముందుగా గ్రామంలోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్, గౌతమ బుద్ధుడి విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (MGNREGS) నిధులతో రూ. 12 లక్షల వ్యయంతో నిర్మించిన అంగన్వాడి కేంద్రాన్ని, జాతీయ ఆరోగ్య మిషన్ (NHM) నిధులతో రూ. 6 లక్షల వ్యయంతో నిర్మించిన ఆరోగ్య స్వస్థత కేంద్రాన్ని, ఎస్సీ కాలనీలో ఎస్డీఎఫ్ నిధులతో రూ. 5 లక్షల వ్యయంతో ఏర్పాటు చేసిన వాటర్ ప్లాంట్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా అంగన్వాడి చిన్నారులకు దుస్తులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఆరు గ్యారంటీ పథకాలు ప్రజల సంక్షేమానికి అండగా నిలుస్తున్నాయని తెలిపారు. రైతులు ఆరుతడి పంటల సాగుపై దృష్టి సారించి ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ శాఖ అధికారి నర్సింహారావు, సీడీపీఓ శ్రీదేవి, పంచాయతీరాజ్ శాఖ డీఈఈ బాబురావు, ఏఈఈ మహేష్, తహసీల్దార్ దేవేంద్ర ప్రసాద్, ఎంపీడీవో అంజిరెడ్డి, వ్యవసాయ అధికారి కృష్ణకాంత్, ఎంపీఓ సుమలత, నాగారం మండల కాంగ్రెస్ అధ్యక్షుడు వెంకట భిక్షం యాదవ్, తిరుమలగిరి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సుంకరి జనార్ధన్, కార్యదర్శి అంబేద్కర్, సర్పంచ్ ఆకుల బుచ్చిబాబు, కాంగ్రెస్ నాయకులు పానుగంటి నరసింహారెడ్డి, యల్మకంటి సోమయ్య, బండగొర్ల జనార్ధన్, రమేష్ చంద్ర, శేఖర్, రూప, లక్ష్మి, వివిధ గ్రామాల సర్పంచులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు



**చింతలపాలెం, జూలై 24 (ప్రజా జ్యోతి):**
భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్) జన్మదిన వేడుకలను శుక్రవారం చింతలపాలెం మండల కేంద్రంలో బీఆర్ఎస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహం వద్ద బాణాసంచా కాల్చి, కేక్ కట్ చేసి కార్యకర్తలకు స్వీట్లు పంపిణీ చేశారు. కేటీఆర్ ఆయురారోగ్యాలతో, దీర్ఘాయుష్షుతో ప్రజాసేవలో మరింత ముందుకు సాగాలని ఆకాంక్షిస్తూ ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ మాజీ మండల అధ్యక్షుడు మోర్తాల వెంకటరెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి, యువతకు ఉపాధి అవకాశాల కల్పనకు, ఐటీ రంగంలో రాష్ట్రాన్ని దేశంలోనే అగ్రగామిగా నిలబెట్టడంలో కేటీఆర్ కీలక పాత్ర పోషించారని కొనియాడారు. ప్రజా సంక్షేమం, పారిశ్రామికాభివృద్ధి, పెట్టుబడుల ఆకర్షణలో ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా కేటీఆర్ నాయకత్వంలో బీఆర్ఎస్ పార్టీ మరింత బలోపేతం కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కందుల రామకోటిరెడ్డి, మాజీ ఎంపీటీసీ తోడేటి మహత్యం, మై బల్లి, పెరుగు సుబ్బారావు, లక్యా, వెంకట్ గౌడ్, శివారెడ్డి, గోవింద రెడ్డి, యర్రం లక్ష్మారెడ్డి, ప్రభాకర్, షబిల్, రియాజ్, బీఆర్ఎస్ మండల నాయకులు, యువజన నాయకులు, పార్టీ కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధులు,పరిసరాల పరిశుభ్రత పై అవగాహన



**నూతనకల్.. జూలై 24 (ప్రజా జ్యోతి):**
మండల పరిధిలోని గుండ్ల సింగారం కేజీబీవీ పాఠశాలలోని విద్యార్థులకు సీజనల్ వ్యాధులు,పరిసరాల పరిశుభ్రత, హెచ్ పి వి వ్యాక్సిన్ పై సిహెచ్ఓ చరణ్ నాయక్ ఆధ్వర్యంలో శుక్రవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వర్షా కాలంలో వర్షాలు పడడం వలన మన ఇంటి పరిసరాలలో నీరు నిల్వ ఉండడం వలన దోమలు స్థావరాన్ని ఏర్పాటు చేసుకొని అవి కుట్టడం వలన మలేరియా, డెంగ్యూ,చికెన్ గున్యా వంటి వ్యాధులు ప్రబులుతాయని అవి వ్యాధి గ్రస్తులు ఒకరి నుండి మరొకరికి కుట్టి వ్యాప్తి చేస్తాయని, ముఖ్యంగా ఈ వర్ష కాలంలో నీరు కలుషితం కావడం వలన,కలుషితమైన ఆహార పదార్థాలు,ఈగలు వాలిన ఆహార పదార్థాలు తినడం వలన,టైఫాయిడ్,నీళ్ల విరేచనాలు,బంక విరేచనాలు, కలరా సంభవించే అవకాశం ఉన్నందున వ్యక్తి గత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత పాటించాలని, వేడి వేడి ఆహార పదార్థాలు తీసుకోవాలని, నీళ్ళు కాచి వడబోసి త్రాగాలని సూచించారు.బాలికలకు అందరకి హెచ్ పి వి వ్యాక్సిన్ పై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ఎస్ ఓ మాధవి, పుష్పలత జ్యోతి ఆశలు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రామన్నపేట మండల కేంద్రంలో కేటీఆర్ జన్మదిన వేడుకలు



**రామన్నపేట జూలై 24 ( ప్రజా జ్యోతి):**
రామన్నపేట మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు మాజీ ఐటీ శాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు జన్మదిన సందర్భంగా మండల కేంద్రంలోని సుభాష్ సెంటర్ వద్ద కేక్ కట్ చేసి50 వ జన్మదిన శు భాకాంక్షలు తెలియజేయడం జరిగింది భగవంతుని దయతో ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని నిండు నూరేళ్లు ఆరోగ్యంగా ఉండాలని భగవంతుని వేడుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బందెల రాములు ,మాజీ మండల పార్టీ అధ్యక్షుడు పోషబోయిన మల్లేశం, ఇంద్రపాలానగరం సిరిపురం సర్పంచులు గర్దాస్ విక్రమ్, అంబటి ఉపేంద్ర రవీందర్ రెడ్డి ,మాజీ సర్పంచులు ఎంపీటీసీలు రేఖ యాదయ్య, బందెల యాదయ్య, ఎండి అమీర్, జిల్లా నాయకులు కన్నెబోయిన బలరాం ,ఎస్కే చాందు, పట్టణ కార్యదర్శి జాడ సంతోష్ ,నాయకులు కూనూరు ముత్తయ్య ,మిర్యాల మల్లేశం, బాలగోని నరసింహ, బొడ్డు అల్లయ్య, లవణం రాము, రవ్వ నరసింహ, ఆవుల నరేందర్, జెట్టి శివప్రసాద్, మామిళ్ళ కుమార్ ,బుర్ర శ్రీశైలం ,నల్ల సైదులు, గాదె శంకర్, కట్ట భాను ,శ్రీ రాస వెంకటేశ్వర్లు, మోటి రవీందర్ ,గర్దాస్ కరుణాకర్, ఎండి ఎజాస్ ఖాన్ ,లవణం ఉపేందర్, నక్క శంకరయ్య, లింగారావు ,బొడ్డుపల్లి రాజు, చిప్పలపల్లి రవి, నోముల లింగస్వామి, బాసాని రాజు, బీరం రాజిరెడ్డి, మేడబోయిన మహేష్ ,గట్టు రాములు, సంగిశెట్టి శివ, రేమిడాల వెంకన్న ,వంగాల సాయి, సంఘీ ఐలయ్య ,కొమ్మనగోని రమేష్, మోటే నరేష్, గంగాదేవి జంగయ్య, నోముల పెద్ద శంకర్, ఏషబోయిన బిక్షం, కోసనీ అంజయ్య, గట్టు సోములు రాము, అంజయ్య, వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

# 'ప్రజా జ్యోతి' కథనానికి స్పందన

- వక్ఫ్ భూమిలో అక్రమ ప్లాట్లు ఏర్పాటు చేస్తే క్రిమినల్ కేసులు
- వెంచర్ ఏర్పాటు చేస్తున్న ప్రాంతాన్ని పరిశీలించిన రెవెన్యూ బృందం
- అనధికార ప్లాట్లు కొని మోసపోవద్దు: ఆర్ఐ బాణాల రాంరెడ్డి






**చౌటుప్పల్, జూలై 24 (ప్రజా జ్యోతి):**
'అనుమతులొద్దు.. ఆమోదాలొద్దు!' శీర్షికన 'ప్రజా జ్యోతి' దినపత్రికలో బుధవారం ప్రచురితమైన పరిశోధనాత్మక కథనం రెవెన్యూ వర్గాల్లో తీవ్ర ప్రకంపనలు సృష్టించింది. కొయ్యలగూడెం గ్రామ పంచాయతీ పరిధిలోని సర్వే నంబర్లు 524, 525లలో ఉన్న సుమారు 2 ఎకరాల 10 గుంటల విలువైన 'వక్ఫ్ బోర్డు' భూమిని ప్లాట్లుగా మార్చేందుకు ఎలాంటి అనుమతులు లేకుండా రాత్రికి రాత్రే స్థలాన్ని చదును




చేస్తున్న వైనంపై పత్రిక కథనం వెలువడటంతో అధికారులు ఒక్కసారిగా అప్రమత్తమయ్యారు. సమాచారం అందుకున్న వెంటనే రెవెన్యూ ఇన్స్‌పెక్టర్ (ఆర్ఐ) బాణాల రాంరెడ్డి శు క్రవారం ఆయా సర్వే నంబర్ల వద్దకు చేరుకుని క్షేత్రస్థాయి విచారణ చేపట్టారు. హద్దు రాళ్లు నాటకముందే, రోడ్లు వేసేందుకు స్థలాన్ని చదును చేస్తున్న తీరును నేరుగా పరిశీలించిన ఆయన ఆక్రమణదారుల యత్నాలను మొగ్గలోనే తుంచివేస్తూ తీవ్రస్థాయిలో మండిపడ్డారు.

**- లేఅవుట్ అనుమతులుంటేనే ప్లాట్లు కొనుగోలు చేయాలి: ఆఆర్ఐ బాణాల రాంరెడ్డి:**స్పాట్ ఇన్స్‌పెక్షన్ నిర్వహించిన ఆఆర్ఐ బాణాల రాంరెడ్డి వక్ఫ్ భూమిలో సాగుతున్న అక్రమ పనులను స్వయంగా పరిశీలించి, అక్కడికక్కడే పనులను నిలిపివేయించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. "సర్వే నంబర్లు 524, 525లలోని భూమికి సంబంధించిన రికార్డులను క్షుణ్ణంగా పరిశీలిస్తున్నాం. అనుమతులు లేని ఎలాంటి ప్లాట్ల విక్రయాలు చట్టరీత్యా చెల్లవు. నిబంధనలకు విరుద్ధంగా స్థలాలు చదును చేసి లేఅవుట్లు ఏర్పాటు చేసేందుకు చూస్తే ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదు" అని స్పష్టం చేశారు.ఎలాంటి అనుమతులు లేకుండా చేపట్టిన స్థలం చదును పనులను వెంటనే బంద్ చేయించాలని స్పష్టం చేస్తూ, అక్రమ లేఅవుట్‌దారులకు, రియల్టర్లకు ఆఆర్ఐ గట్టి వార్నింగ్ ఇచ్చారు. హెచ్ఎమ్‌డీఏ, డీటీసీపీ అనుమతులు లేకుండా నాన్-లేఅవుట్ ప్లాట్లు ఏర్పాటు చేసి ప్రజలను మోసగిస్తే చట్టరీత్యా క్రిమినల్ కేసులు నమోదు చేసి జైలుకు పంపుతామని హెచ్చరించారు. అలాగే సర్వే నంబర్లు 524, 525లలోని నాన్-లేఅవుట్ ప్లాట్లను కొని మోసపోవద్దని ప్రజలకు సూచించారు. 'ప్రజా జ్యోతి' కథనంతో తక్షణమే స్పందించి, స్పాట్‌కు వచ్చి విచారణ జరిపించిన ఆఆర్ఐ బాణాల రాంరెడ్డి చర్య పట్ల స్థానిక ప్రజలు, నాయకులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## మోతె లో ఘనంగా కేటీఆర్ పుట్టినరోజు వేడుకలు



**మోతె జులై 24 ( ప్రజా జ్యోతి ):**
బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీ రామారావు పుట్టినరోజు వేడుకలు మోతె మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. భారీగా తరలివచ్చిన బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తల నడుమ ఆయా గ్రామాల నుంచి వచ్చిన బిఆర్ఎస్ పార్టీ సర్పంచుల తో కలిసి బిఆర్ఎస్ జిల్లా నాయకులు ఏలూరివెంకటేశ్వరరావు , ఆరే లింగారెడ్డి ,మండల పార్టీ అధ్యక్షులు శీలం సైదులు యాదవ్ లు కేక్ కట్ చేసి మిఠాయిలు పంచి పండ్లు పంపిణీ చేశారు. అనంతరం బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు శీలం సైదులు యాదవ్ మాట్లాడుతూ.. కేటీఆర్ తెలంగాణ యువతకు ఆదర్శంగా నిలిచారని, ఐటీ, పరిశ్రమలు, క్రీడల రంగాల్లో ఆయన చేసిన కృషి అభినందనీయమని కొనియాడారు ఇలాంటి విజన్ ఉన్న నాయకుడు తెలంగాణ రాష్ట్రానికి అవసరమని కొనియాడారు.ఈ కార్యక్రమంలోబిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు శీలం సైదులు యాదవ్ ,జిల్లా నాయకులు ఏలూరు వెంకటేశ్వరరావు. ఆరే లింగారెడ్డి. నూకల శ్రీనివాస్ రెడ్డి కాంపాటి వెంకన్న. గుగులోతు శంకర్. షేక్ జానీ పాషా. ఇండ్ల వెంకటేశ్వర్లు. బానోత్ వెంకన్న. పిట్టల నాగేష్, బానోత్ గాంధీ బాబు, తుమ్మ గూడెం గ్రామ శాఖ అధ్యక్షులు కుక్క బిక్షం గౌడ్ , అప్పన్నగూడెం సర్పంచ్ సంద్ర ప్రసాద్, నకరికంటి మల్లయ్య. కోటి నారాయణ. నవీన్. రాము. తరుణ్. సాయి. జగ్గయ్య. బొల్లం వెంకన్న దిలీప్ తదితరులు పాల్గొన్నారు.

## గుడిపల్లిలో ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు



**గుడిపల్లి, జులై 24(ప్రజా జ్యోతి):**
గుడిపల్లి మండల కేంద్రంలో భారత్ రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు (కేటీఆర్) జన్మదిన వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. గుడిపల్లి సర్పంచ్ కూన్ రెడ్డి రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ సంబరాలను అత్యంత ఉత్సాహభరిత వాతావరణంలో నిర్వహించారు.ఈ సందర్భంగా సర్పంచ్ కూన్ రెడ్డి రాజశేఖర్ రెడ్డి ముఖ్య నాయకులతో కలిసి కేక్ కట్ చేసి, కేటీఆర్‌కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ అభ్యున్నతికి, ఐటీ రంగ విస్తరణకు కేటీఆర్ చేసిన కృషి అనన్యసామాన్యమని కొనియాడారు. ఆయన మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు.ఈ వేడుకల్లో గుడిపల్లి మండల ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, మరియు గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని సంబరాలు చేసుకున్నారు. అనంతరం ప్రజలకు మిఠాయిలు పంపిణీ చేశారు.

# మిర్యాలగూడ లో విద్యాసంస్థల బంద్ ప్రశాంతం, విజయవంతం

**మిర్యాలగూడ, జులై 24,( ప్రజాజ్యోతి ):** నీట్ పేపర్ కుంభకోణం, విద్యార్థులపై జరిగిన పోలీసు దమనకాండ, ప్రజాస్వామ్య హక్కుల అణచివేత కు నిరసనగా పలు విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో శుక్రవారం చేపట్టిన విద్యాసంస్థల బంద్ విజయవంతంగా ముగిసింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ , ఎన్ ఎస్ యు ఐ, ఏఐఎస్ఎఫ్, ఏఐఎఫ్బి, ఏ ఐ ఎఫ్ డి ఎస్ సంఘాల రాష్ట్ర నాయకులు రాము, ఆరిఫ్,కాశి,సైదా నాయక్ లు మాట్లాడుతూ దేశ భవిష్యత్తునుతీర్చిదిద్దాల్సిన విద్యా వ్యవస్థను కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం నిర్వీర్యం చేస్తోందని తీవ్రంగా విమర్శించారు. లక్షలాది మంది విద్యార్థులు ఎన్నో సంవత్సరాల పాటు కష్టపడి పోటీ పరీక్షలకుసిద్ధమవుతుంటే, నీట్ ప్రశ్నాపత్రాల లీకేజీ ద్వారా వారి శ్రమ, ఆశలు, భవిష్యత్తుతో చెలగాటమాడారని ఆగ్రహం వ్యక్తం చేశారు. దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన నీట్ పేపర్ లీక్ కుంభకోణం కేంద్ర ప్రభుత్వ వైఫల్యానికి, పరీక్షల నిర్వహణలో నెలకొన్న అవినీతికి నిదర్శనమని అన్నారు. నీట్ పేపర్ లీక్కు పూర్తి నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల భవిష్యత్తును కాపాడడంలో విఫలమైన కేంద్ర ప్రభుత్వం, ఈ కుంభకోణంపై సమాధానం చెప్పకుండా నీట్ పేపర్ లీక్పై చర్యలు తీసుకోవాలని, విద్యార్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ ఢిల్లీలో నిర్వహించిన "చలో పార్లమెంట్" కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులు, యువజన సంఘాల నాయకులపై పోలీసులు లాఠీచార్జీ చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. ప్రశ్నాపత్రాలు లీక్ చేసిన వారిపై చర్యలు తీసుకోవాల్సిన ప్రభుత్వం, న్యాయం కోరుతున్న విద్యార్థులపై లాఠీలు ఎక్కుపెట్టడం అత్యంత దుర్మార్గమని అన్నారు. ప్రజాస్వామ్య దేశంలో నిరసన తెలిపే హక్కు కూడా లేకుండా చేయడం బీజేపీ ప్రభుత్వ నిరంకుశ పాలనకు నిదర్శనమన్నారు. నీట్ పేపర్ లీక్, పోటీ పరీక్షల అక్రమాలు, విద్యా వ్యవస్థలో నెలకొన్న అవ్యవస్థ కారణంగా తీవ్ర మానసిక




వేదనకు గురై ప్రాణాలు కోల్పోయిన విద్యార్థుల కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ. 1 కోటి ఎక్స్గ్రేషియాచెల్లించాలని డిమాండ్ చేశారు. బాధిత కుటుంబాలకు న్యాయం చేయడంతో పాటు భవిష్యత్తులో ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా కఠినమైన చట్టాలు తీసుకురావాలని కోరారు. అదేవిధంగా ప్రజల సమస్యలపై శాంతియుతంగా ఉద్యమిస్తున్న ప్రముఖ సామాజిక కార్యకర్త సోనమ్ వాంగ్చుక్పై కేంద్ర ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరును ఖండిస్తూ, ఆయనను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ప్రజల హక్కుల కోసం పోరాడే వారిని అణచివేయడం ద్వారా ప్రజాస్వామ్యాన్ని బలహీనపరిచే ప్రయత్నం జరుగుతోందని పేర్కొన్నారు. నీట్ పేపర్ లీక్ కుంభకోణంపై సుప్రీంకోర్టుపర్యవేక్షణలో సమగ్ర విచారణ జరిపి దోషులను కఠినంగా శిక్షించాలని, కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని, విద్యార్థులపై లాఠీచార్జీకి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని, సోనమ్ వాంగ్చుక్ను వెంటనే విడుదల చేయాలని, బాధిత విద్యార్థుల కుటుంబాలకు రూ. 1 కోటి ఎక్స్గ్రేషియా ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో ఎస్ ఎఫ్ ఐ జిల్లా నాయకులు జగన్, ప్రసన్న,లోహి,ఝాన్సీ, ఎ ఐ ఎస్ ఎఫ్ జిల్లా నాయకుడు యశ్వంత్, ఎన్ ఎస్ యు ఐ నాయకులు అజయ్, న్యూమాన్,యశ్వంత్, కిరణ్, శివ,బన్నీ,రవి, హనుమత్,సతీష్, మనోహర్,మణి తదితరులుపాల్గొన్నారు.

# వర్షాలు కురవాలని ప్రత్యేక ప్రార్థనలు

**- పంట పొలాల్లో ముస్లిం సోదరుల ప్రత్యేక నమాజ్**

**చింతలపాలెం, జూలై 24 (ప్రజా జ్యోతి):** వర్షాభావ పరిస్థితులు తొలగి సమృద్ధిగా వర్షాలు కురిసి రైతుల కష్టాలు తీరాలని ఆకాంక్షిస్తూ చింతలపాలెం మండల కేంద్రంలోని పంట పొలాల్లో ముస్లిం సోదరులు శుక్రవారం ప్రత్యేక ప్రార్థనలు (సలాతుల్ ఇస్తిస్కా) నిర్వహించారు. ఇటీవల వర్షాలు లేక రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్న నేపథ్యంలో అల్లాహ్ కరుణతో మంచి వర్షాలు కురవాలని భక్తిశ్రద్ధలతో



ముఖాల్లో చిరునవ్వులు వెల్లివిరియాలని దువా చేశారు. అలాగే రాష్ట్రంలో నెలకొన్న వర్షాభావ పరిస్థితులు పూర్తిగా తొలగిపోవాలని, ప్రజలందరూ సుఖశాంతులు, ఆయురారోగ్యాలతో జీవించాలని, దేశంలో శాంతి, సామరస్యం నెలకొనాలని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక మత గురువులు, మసీదు కమిటీ

ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా చిన్నారులు, యువకులు, పెద్దలు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రత్యేక నమాజ్ నిర్వహించారు. అనంతరం సమృద్ధిగా వర్షాలు కురిసి చెరువులు, కుంటలు, ప్రాజెక్టులు నిండాలని, పంటలు సమృద్ధిగా పండాలని, రైతుల సభ్యులు, ముస్లిం పెద్దలు, యువకులు, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు. ప్రత్యేక ప్రార్థనల అనంతరం రైతులకు ధైర్యం కోల్పోవద్దని, ప్రకృతి అనుకూలించి త్వరలో మంచి వర్షాలు కురుస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు.


# ఈ సారైనా.. పార్లమెంటులో బీసీ బిల్లు తీసుకురావాలంటూ ఆందోళన

**మిర్యాలగూడ, జులై 24,(ప్రజాజ్యోతి):** ఈసారైనా పార్లమెంటులో బీసీ బిల్లు ఆమోదింప చేసేలా చర్యలు చేపట్టాలంటూ శుక్రవారంమిర్యాలగూడ అమరవీరుల స్థూపం వద్ద బీసీ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి బోయపల్లి రవీందర్ గౌడ్ ఆధ్వర్యంలో ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ బీసీ జనాభా దామాషా ప్రకారం రాజకీయ , ఉద్యోగ మరియు ఇతర రంగాలలో రిజర్వేషన్లు వర్తించేటట్టుగా తెలంగాణ రాష్ట్రంలో ఉన్న అన్ని రాజకీయ పార్టీల పార్లమెంట్ సభ్యులు పార్లమెంటు ఉభయ సభలలో తమ గొంతు వినిపించి బిసి రిజర్వేషన్ బిల్లును ఆమోదించేటట్టుగా చేయవలసిందిగా కోరుతున్నామన్నారు.



వివిధ రకాల కారణాలు చూపుతూ బీసీ బిల్లు ఇదే విధంగా పెండింగ్లో ఉంచినట్లయితే తెలంగాణ రాష్ట్రంలో అన్ని రాజకీయ పార్టీల నాయకులకు తగిన గుణపాఠం బీసీ,ఎస్సీ, మైనార్టీ ప్రజలందరూ ఐక్యంగా కలిసి మీ పార్టీలకు తగిన గుణపాఠం చెపుతామన్నారు. ఈ కార్యక్రమంలో సామాజికవేత్త డాక్టర్ రాజు, దాసరాజు జయరాజు,చేగొండి మురళి యాదవ్,బీసీ జేఏసీ కో కన్వీనర్లు, బాసాని లక్ష్మణ్,, సాలయ్య, రమేష్, సుమన్, యాదగిరి, కిరణ్, చారి,ఇతర బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ నాయకులు పాల్గొన్నారు.

## జానకమ్మ చిత్రపటానికి నివాళులర్పించిన ఎమ్మెల్యే జైవీర్ రెడ్డి



**హాలియా,జులై24(ప్రజా జ్యోతి):** హాలియా పట్టణంలోని లక్ష్మీనరసింహ గార్డెన్స్లో శుక్రవారం నాగార్జునసాగర్ ఎడమ కాలువ మాజీ వైస్ చైర్మన్ మలిగిరెడ్డి లింగారెడ్డి అత్త జానకమ్మ దశదినకర్మ కార్యక్రమానికి శాసనసభ్యులు కుందూరు జైవీర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా జానకమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ చింతల చంద్రారెడ్డి,మార్కెట్ కమిటీ చైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి,మున్సిపల్ వైస్ చైర్మన్ రాజా రమేష్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎడవల్లి నరేందర్ రెడ్డి,కౌన్సిలర్ చెరుపల్లి ముత్యాలు,డిసిసి కార్యదర్శి పొదిల కృష్ణ,నేర్లటి వెంకటరెడ్డి, పాండు నాయక్,పగడాల సైదులు తదితరులు పాల్గొన్నారు.

## పరిస్థితులకు తగ్గ పంటే రైతుకు రక్షణ




**గరిడేపల్లి,జులై 24(ప్రజా జ్యోతి):** వర్షాభావ పరిస్థితులు,నాగార్జునసాగర్ ఎడమ కాలువకు సాగు నీటి విడుదల అనిశ్చితి నేపథ్యం లో గరిడేపల్లి మండల రైతులు వరి సాగుకు బదులుగా తక్కువ నీటితో పండే ఆరుతడి పంటలను సాగు చేసి ఆర్థిక నష్టాలను నివారించుకోవాలని మండల వ్యవసాయ అధికారి (ఏవో) ప్రీతమ్ కుమార్ సూచించారు. ప్రస్తుత వానాకాలంలో ఎల్నినో ప్రభావంతో వర్షపాతం తగ్గే అవకాశం ఉందని,జూలై నెలలో సాధారణ వర్షపాతంతో పోలిస్తే గణనీయమైన లోటు నమోదైంద న్నారు. దీంతో కాలువలు,వాగు ల్లో నీటి ప్రవాహం తగ్గి భూగర్భ జలాలు కూడా రోజురోజుకూ క్షీణిస్తున్నాయని తెలిపారు. శ్రీశైలం,నాగార్జునసాగర్ ప్రాజెక్టులకు తగినంత నీటి ప్రవాహం లేకపోవడంతో ఎడమ కాలువకు సాగునీరు విడుదల కావడం కష్టసాధ్యమని పేర్కొ న్నారు. ఇలాంటి పరిస్థితు ల్లో రైతులు మొండిగా వరి సాగు చేస్తే పంట ఎండిపోవడం, భూగర్భ జలాలు అడుగంటడం, పెట్టుబడి నష్టపోయి అప్పుల పాలయ్యే ప్రమాదం ఉందని హెచ్చరించారు. సాధారణంగా ఒక ఎకరం వరి సాగుకు 1100 నుంచి 1250 మిల్లీమీటర్ల నీరు అవసరమవుతుందని,అదే నీటితో రెండు నుంచి మూడు ఎకరాల్లో ఆరుతడి పంటలు సాగు చేయవచ్చని వివరించారు. రైతులు కంది, పెసర,అలసంద,జొన్న,సజ్జ, ఉలవలు,కూరగాయల వంటి ప్రత్యామ్నాయ పంటల సాగు వైపు మొగ్గు చూపాలని కోరారు. కంది,పెసర విత్తనాలు గరిడేపల్లి మండల వ్యవసాయ శాఖ కార్యాలయంలో సబ్సిడీపై అందుబాటులో ఉన్నాయని తెలిపారు. నాలుగు కిలోల కంది, పెసర విత్తనాల బ్యాగ్ రూ.400కు అందజేస్తున్నట్లు వెల్లడించారు. ప్రతి పంటకు సంబంధించిన విత్తే సమయం, విత్తన మోతాదు,ఎరువుల వినియోగం,కోత కాలంపై వ్యవసాయ శాఖ సూచించిన యాజమాన్య పద్ధతులను పాటించాలని రైతులకు ఏవో ప్రీతమ్ కుమార్ సూచించారు.

## అమెరికాలో కేటీఆర్ బర్త్ డే సెలబ్రేషన్స్

### కేటీఆర్ కు బర్త్ డే విషెస్

### కేక్ కట్ చేసిన బిక్కి బుచ్చయ్య గౌడ్




**నూతనకల్, జూలై 24(ప్రజాజ్యోతి):** భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారకరామారావు జన్మదిన వేడుకలు రాష్ట్రమంతటా ఘనంగా నిర్వహించారు పార్టీ శ్రేణులు.. సూర్యాపేట జిల్లా నూతనకల్ మండలం పరిధిలోని చిల్పకుంట్ల గ్రామానికి చెందిన తుంగతుర్తి మాజీ మార్కెట్ కమిటి డైరెక్టర్ బిక్కి బుచ్చయ్య గౌడ్ ఆయన సతీమణి మంగమ్మ మనవరాలు సాయి శ్రీ కృతి అమెరికాలోని ఫ్లోరిడాలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు.. ప్రజల అభ్యున్నతే లక్ష్యంగా నిరంతరం సేవలందిస్తున్న కేటీఆర్ మరెన్నో సంవత్సరాలు ఆరోగ్యంగా, ఆయురారోగ్యాలతో ప్రజా జీవితంలో కొనసాగాలని ఆకాంక్షిస్తున్నట్టు ఒక ప్రకటనలో తెలిపారు.. తెలంగాణ అభివృద్ధికి ఆయన అందించిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. ప్రజా సంక్షేమం పట్ల ఆయన చూపుతున్న నిబద్ధత మరింత బలపడాలని ఆంకాంక్షించారు.. భవిష్యత్తులోనూ ప్రజలకు మరింత సేవ చేసే అవకాశాలు కలగాలని అనునిత్యం ప్రజలకు అందుబాటులో ఉండే సేవాగునం కలిగిన కేటీఆర్‌కు హృదయపూర్వక జన్మదిన శు భాకాంక్షలు తెలియజేశారు బుచ్చయ్య గౌడ్..

## ప్రభుత్వ విప్ వేములకు సన్మానం



**రామన్నపేట, జులై 24 (ప్రజా జ్యోతి):** ప్రభుత్వ విప్ నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం కు రాష్ట్ర ప్రభుత్వం క్యాబినెట్ హోదాను కల్పిస్తూ ఉత్తర్వులు జారీ చేసిన సందర్భంగా డిసిసి మాజీ ప్రధాన కార్యదర్శి తాటిపాముల శేఖర్ గౌడ్ ఆయనను కలిసి గజమాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ విప్ వేముల వీరేశం కు క్యాబినెట్ హోదాను కల్పించడం వల్ల నియోజకవర్గం మరింత వేగంగా అభివృద్ధి చెందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

## ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు



**గరిడేపల్లి,జులై 24,(ప్రజా జ్యోతి):** మండల కేంద్రమైన గరిడేపల్లి తో పాటు మండలంలోని వివిధ గ్రామాల్లో బిఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు జన్మదిన వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు.మండల పార్టీ అధ్యక్షుడు గుగులోతు కృష్ణ నాయక్ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొత్త నవతరానికి యువతకు బంగారు బాటలు వేస్తున్న రాబోయే తరానికి రాష్ట్రాన్ని శాసించే నాయకుడు కేటీఆర్ అని తెలిపారు.బిఆర్ఎస్ పార్టీ అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తూ అధికార పార్టీని ప్రతి రోజు ముచ్చమటలు పట్టిస్తున్న కేటీఆర్ జన్మదిన వేడుకలు పార్టీ శ్రేణుల మధ్య నిర్వహించుకోవ డం చాలా ఆనందంగా ఉందని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ గుత్తికొండ ప్రమీల వెంకటరమణారెడ్డి, కడియం స్వప్న వెంకట్ రెడ్డి, సర్పంచులు బోధ సైదిరెడ్డి, నకిరేకంటి నాగరాజు, వాంకుడోత్ రవి, మాజీ ఎంపీటీసీ కడియం నళిని, మాజీ సర్పంచులు, తెలంగాణ ఉద్యమకారులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, మహిళా నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# చౌటుప్పల్ నేతలకు ‘భద్రాద్రి’ గౌరవం

### - మార్కండేయ పద్మశాలి భవన్ ధర్మకర్తలుగా వైస్ చైర్మన్ వినయ్ కుమార్,బడుగు రవి

### -హర్షం వ్యక్తం చేసిన పద్మశాలి సంఘం నాయకులు



**చౌటుప్పల్, జూలై 24 ( ప్రజా జ్యోతి ) :** ప్రసిద్ధ ఆధ్యాత్మిక క్షేత్రం భద్రాచలంలోని ‘అఖిల భారత భక్త మార్కండేయ పద్మశాలి భవన్’ ధర్మకర్తల మండలి సభ్యులుగా చౌటుప్పల్‌కు చెందిన ప్రముఖులు ఎంపికయ్యారు. చౌటుప్పల్ మున్సిపల్ వైస్ చైర్మన్ గోషిక వినయ్ కుమార్, ప్రముఖ నాయకుడు బడుగు రవి కుమార్‌లను ధర్మకర్తల సభ్యులుగా నియమిస్తూ సత్రం కమిటీ నిర్ణయం తీసుకుంది.ఈ సందర్భంగా తమ ఎన్నికకు పూర్తిగా సహకరించిన అఖిల భారత పద్మశాలి అన్నదాత సత్రం అధ్యక్షుడు గోషిక యాదగిరికి గోషిక వినయ్ కుమార్, బడుగు రవి కుమార్‌లు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. భద్రాద్రి రామయ్యను దర్శించుకునేందుకు వచ్చే పద్మశాలి భక్తులకు వసతి, అన్నదాన సౌకర్యాలు మెరుగ్గా అందేలా, సత్రం అభివృద్ధికి తమవంతు కృషి చేస్తామని వారు పేర్కొన్నారు.మున్సిపల్ వైస్ చైర్మన్‌తో పాటు స్థానిక నాయకుడికి ఈ గౌరవం దక్కడం పట్ల చౌటుప్పల్‌లోని పద్మశాలి సంఘం ప్రతినిధులు, బంధువులు, పట్టణ ప్రముఖులు తీవ్ర హర్షం వ్యక్తం చేస్తూ వారికి అభినందనలు తెలిపారు.

# దామరచర్ల నాగుల చెరువు కబ్జాలపై లోకాయుక్త కన్నెర్ర

### - ప్రత్యేక బృందం క్షేత్రస్థాయి విచారణ-మాయం అయిన 30.13 ఎకరాలు ప్రభుత్వ ఆధీనం లోకి తేవాలి

### -ఆగస్టు16 లోగా 95.27గుంటల శిఖం భూమి సమగ్ర నివేదికను సమర్పించాలని అధికారులకు ఆదేశాలు






**మిర్యాలగూడ, జులై 24,(ప్రజాజ్యోతి):** నల్లగొండ జిల్లా దామరచర్ల మండల కేంద్రంలోని సర్వే నంబర్ 1152లో ఉన్న నాగుల చెరువు శిఖం భూమి కబ్జాల వ్యవహారం మరోసారి తెరపైకి వచ్చింది. సమాచార హక్కు సంరక్షణ చట్టం--2005 కమిటీ సభ్యుడు, ఫిర్యాదుదారు దీరావత్ శ్రీను నాయక్ ఫిర్యాదు మేరకు లోకాయుక్త ప్రత్యేక బృందం శుక్రవారం నాగుల చెరువు ప్రాంతంలో సంయుక్త సర్వే నిర్వహించింది. డిప్యూటీ కలెక్టర్, ఇరిగేషన్, రెవెన్యూ, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్, పోలీసు శాఖల అధికారులు ఈ సర్వేలో పాల్గొన్నారు. ఫిర్యాదు ప్రకారం నాగుల చెరువు పూర్తి సేత్వార్ విస్తీర్ణం 95.27 ఎకరాలు కాగా, ప్రస్తుతం చెరువు కట్టతో కలిపి 66.34 ఎకరాలు మాత్రమే ఉన్నట్లు అధికారులుపేర్కొంటున్నారు. దీంతో 30.13 ఎకరాల శిఖం భూమి మాయమైందని, ఆ భూమిని గుర్తించి ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకురావాలని ఫిర్యాదుదారు లోకాయుక్త దృష్టికి తీసుకురావడం జరిగింది.అంతేకాకుండా మిషన్ కాకతీయ--ఫేజ్--2 కింద 2016లో సుమారు రూ.50 లక్షలతో 95.27 ఎకరాల పూర్తి విస్తీర్ణానికి అభివృద్ధి పనులు చేపట్టినట్లు ఇరిగేషన్ శాఖ రికార్డులుపేర్కొంటున్నప్పటికీ, అనంతర నివేదికల్లో మాయమైన 30.13 ఎకరాల భూమిని పరిగణనలోకి తీసుకోలేదనిఆరోపించారు. జాయింట్ సర్వే ఇన్‌స్పెక్టర్, అసిస్టెంట్ డైరెక్టర్ (సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్), తహసీల్దార్, సబ్ కలెక్టర్ తదితర అధికారులు సమర్పించిన నివేదికలు కూడా అసంపూర్తిగాఉన్నాయనిశ్రీను ి ర్యాదులోపేర్కొన్నారు.అదేవిధంగా చెరువు శిఖం భూమి బఫర్ జోన్‌లలో నివాస గృహాలు,బహుళ అంతస్తుల భవనాలు ప్రైవేట్ పాఠశాల, చర్చి, ఈద్గా,హోటల్స్ తదితర నిర్మాణాలుజరిగినప్పటికీ సంబంధిత అధికా రులు తగిన చర్యలు తీసుకోలేదని ఫిర్యాదుదారు ఆరోపించారు.గ్రామంలోని పలుకుబడి కలిగిన వ్యక్తులు ఆక్రమణలకు పాల్పడినా వారి పేర్లు, ఆక్రమించిన భూముల వివరాలు అధికార నివేదికల్లో నమోదు కాలేదని పేర్కొన్నారు.గతంలో లోకాయుక్త ఆదేశాల మేరకు నిర్వహించిన సర్వే సందర్భంగా తనపై దాడి జరిగిందని, అప్పటి ఆదేశాల ప్రకారం సర్వే మొత్తం వీడియో, ఫోటోలు నమోదు చేసి లోకా యుక్తకు సమర్పించాల్సి ఉన్నప్పటికీఅధికారులు ఆదేశాలనుపాటించలేదని ఫిర్యాదుదారు తెలిపారు.ఈ నేపథ్యం లో లోకాయుక్త ప్రత్యేక బృందం శు క్రవారం క్షేత్రస్థాయిలో పరిశీలన చేపట్టి, 95.27 గుంటల పూర్తి విస్తీర్ణాన్ని గుర్తిస్తూ సమగ్ర నివేదికను ఆగస్టు 16 లోగా సమర్పించాలని ఇరిగేషన్, రెవెన్యూ అధికారులను ఆదేశించింది.ఆక్రమణలు, అక్రమ నిర్మాణాలపై పూర్తి వివరాలతో నివేదికను లోకాయుక్త కు సమర్పించాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో లోకయుక్త ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్ఇస్మాయిల్ ,నల్లగొండ ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ వెంకటేష్ ప్రసాద్, జిల్లా ఎడి సర్వేయర్ దేవరాజ్, ఇరిగేషన్ డి ఇ శ్రీనివాస్ ,ఎ ఇ శ్రీశైలం ,తాహాసిల్దార్ జవహార్ లాల్ ,రెవిన్యూ ఇన్స్పెక్టర్ సురేందర్ సింగ్ ,మండల సర్వేయర్ శోభన్ ,వాడపల్లి శ్రీకాంత్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి పున్నయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు



**నార్కట్ పల్లి, జూలై 24 ( ప్రజా జ్యోతి):** భారత రాష్ట్ర సమితి ( బి ఆర్ ఎస్ ) నార్కట్ పల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ( కల్వకుంట్ల తారకరామారావు ) జన్మదిన వేడుకలు శుక్రవారం బస్టాండ్ ఆవరణలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కేటీఆర్ ఆయురారోగ్యాలతో దీర్ఘాయుష్షులతో ప్రజాసేవలో మరింత ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ దూదిమెట్ల సత్తయ్య యాదవ్, రేగటి మల్లికార్జున్రెడ్డి, బైరెడ్డి కరుణాకర్ రెడ్డి, దుబ్బాక శ్రీధర్ యాదవ్, చిరుమర్తి యాదయ్య, పుల్లెంల వెంకట్, మేకల రాజిరెడ్డి,బాజా హేమంత్, తదితరులు పాల్గొన్నారు.

# డిగ్రీ స్పాట్ అడ్మిషన్లకు దరఖాస్తుల ఆహ్వానం

**సూర్యాపేట జిల్లా ప్రతినిధి జూలై 24(ప్రజాజ్యోతి):** సూర్యాపేట జిల్లా కేంద్రానికి సమీపంలో గల బాలెంలలో ఉన్న తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాలలో 2026--27 విద్యా సంవత్సరానికి గాను ఎస్సీ,ఎస్టీ,మైనారిటీ విద్యార్థినుల కోసం డిగ్రీ స్పాట్ అడ్మిషన్లు నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఐ.నీల శుక్రవారం తెలిపారు.తమ కళాశాలలో బీఏ (హిస్టరీ,ఎకనామిక్స్, పొలిటికల్ సైన్స్), బీకాం (జనరల్), బీకాం (కంప్యూటర్ అప్లికేషన్స్), బీఎస్సీ (మ్యాథమెటిక్స్, ఫిజిక్స్, కెమిస్ట్రీ), బీఎస్సీ (మ్యాథమెటిక్స్, స్టాటిస్టిక్స్,డేటాసైన్స్), బీఎస్సీ (బోటనీ, జువాలజీ,కెమిస్ట్రీ),బీఎస్సీ (మైక్రోబయాలజీ,జువాలజీ,కెమిస్ట్రీ) కోర్సుల్లో స్పాట్ అడ్మిషన్లు అందుబాటులో ఉన్నాయని తెలిపారు.ఇంటర్మీడియట్ ఉత్తీర్ణులైన అర్హత గల ఎస్సీ,ఎస్టీ,మైనారిటీ విద్యార్థినులు సంబంధిత ధ్రువపత్రాలతో నేటి నుండి ఈ నెల 26వ తేదీ వరకు ప్రతి రోజు ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు కళాశాలలో నిర్వహించే స్పాట్ అడ్మిషన్లకు హాజరై ప్రవేశం పొందవచ్చన్నారు.ప్రవేశాలకు అవసరమైన ధ్రువపత్రాలు: ట్రాన్స్‌ఫర్ సర్టిఫికేట్, ఎస్ఎస్‌సీ మెమో, ఇంటర్మీడియట్ షార్ట్ మెమో, బోనఫైడ్ సర్టిఫికెట్లు, కుల ధ్రువీకరణ పత్రం, ఆదాయ ధ్రువీకరణ పత్రం, ఆధార్ కార్డు, ఐదు పాస్‌పోర్ట్ సైజు ఫోటోలు, దోస్త్ ఐడీ తప్పనిసరిగా తీసుకురావాలని సూచించారు.ఆసక్తి గల విద్యార్థినులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని వెంటనే స్పాట్ అడ్మిషన్ పొందాలని కోరారు.మరిన్ని వివరాలకు సెల్ నెంబర్ 79950 10681లో సంప్రదించవచ్చని తెలిపారు.

# దళిత నియోజకవర్గాల పై మీ పెత్తనం చెల్లదు... ఖబర్దార్

- మంత్రి కోమటిరెడ్డి, ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డిపై ఎమ్మెల్యే మందుల సామెల్ ఘాటు
- తుంగతుర్తి గురించి మాట్లాడే నైతిక హక్కు మీకు లేదు - ముందు నీ మునుగోడు మురికిని చూసుకో
- నా హక్కులను హరిస్తే అధిష్టానానికి ఫిర్యాదు చేస్తా
- నా డప్పు మోగుద్ది.. నా చిర్ర మోగుద్ది.. నా పని కత్తులు లేస్తాయి ఖబర్దార్
- ఎస్టీలకు యాదవులకు మంత్రి పదవులు ఇవ్వాలి - బడుగు వర్గాలే కాంగ్రెస్ పార్టీకి వెన్నెముక
- టీపీసీసీ నియమించిన మండల అధ్యక్షులే కొనసాగుతారు




**తుంగతుర్తి,(తిరుమలగిరీ), జూలై 24,(ప్రజా జ్యోతి):** దళిత నియోజకవర్గం మీ పెత్తనం ఖబర్దార్ అని కోమటిరెడ్డి బ్రదర్స్ పై తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్ ఘాటు వ్యాఖ్యలు చేశారు.తిరుమలగిరిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డిపై ఎమ్మెల్యే సామెల్ తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. తుంగతుర్తి నియోజకవర్గ రాజకీయాలపై వ్యాఖ్యానించే నైతిక హక్కు వారికి లేదని స్పష్టం చేశారు.తుంగతుర్తి నియోజకవర్గం గురించి గాంధీభవన్‌లో మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు హాస్యాస్పదమని మండిపడ్డారు. “మునుగోడు ఎమ్మెల్యేకు నా నియోజకవర్గంతో ఏం సంబంధం ఉంది? ముందు నీ మునుగోడు సమస్యలు, నీ .. మునుగోడు మురికిని చూసుకో. బీజేపీ నుంచి వచ్చిన నీతో పాటు వచ్చిన నాయకులకే మండల పార్టీ అధ్యక్ష పదవులు ఇప్పించలేకపోయావన్నారు.కాంగ్రెస్ పార్టీ గురించి మాట్లాడే అర్హత నీకు లేదు” అంటూ ఘాటుగా స్పందించారు.మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తన నియోజకవర్గంలో ప్రోటోకాల్‌ను ఉల్లంఘించారని ఆరోపించిన ఎమ్మెల్యే సామేలు, దీనిపై పార్టీ అధిష్టానానికి ఫిర్యాదు చేస్తానని హెచ్చరించారు. తుంగతుర్తి నియోజకవర్గంలో రోడ్ల దుస్థితిపై ఎన్నిసార్లు విన్నవించినా మంత్రి పట్టించుకోలేదని విమర్శించారు. అలాంటి వ్యక్తికి తన నియోజకవర్గంపై మాట్లాడే నైతిక హక్కు లేదన్నారు.దళిత నియోజకవర్గాలపై పెత్తనం చెలాయించే ప్రయత్నాలు మానుకోవాలని హెచ్చరిస్తూ, “మా మాదిగ నియోజకవర్గాల జోలికి వస్తే సహించనన్నారు. రాజ్యాంగం ప్రకారం నాకు టికెట్ వచ్చింది. నేను ఎవరి దయాదాక్షిణ్యాలపై రాజకీయాల్లోకి రాలేదు” అని స్పష్టం చేశారు.నల్లగొండ జిల్లా పోరాటాల గడ్డ అని, ఇక్కడ శ్రమజీవులే ఉంటారని పేర్కొంటూ, “నేను భయపడేది తుంగతుర్తి ప్రజలకు, ఓటర్లకు మాత్రమే. నాకు ఎవరిముందూ చేతులు చాచే అవసరం లేదు” అని వ్యాఖ్యానించారు. నకిరేకల్‌లో వేముల వీరేశానికి 67 వేల మెజార్టీ ఇచ్చిన ప్రజలు, తనకు తుంగతుర్తిలో 50 వేల మెజార్టీ ఇచ్చారని గుర్తు చేశారు.కాంగ్రెస్ పార్టీని బడుగు, బలహీన వర్గాల ప్రజలే నిలబెడుతున్నారని ఎమ్మెల్యే సామేలు అన్నారు. బీజేపీ నుంచి కాంగ్రెస్‌లోకి వచ్చిన కొందరు పార్టీని బలహీనపర్చేందుకు ప్రయత్నిస్తున్నారని, అయితే వారి ప్రయత్నాలు ఫలించవని హెచ్చరించారు.టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ నియమించిన మండల కాంగ్రెస్ అధ్యక్షులే కొనసాగుతారని స్పష్టం చేశారు. వారి నియామకాలపై ఎవరూ అనవసర జోక్యం చేసుకోవద్దని సూచించారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఉద్దేశించి మాట్లాడిన ఎమ్మెల్యే సామేలు, ప్రస్తుతం ఉన్న రెండు మంత్రి పదవుల్లో ఒకటి ఎస్టీ వర్గానికి, మరొకటి యాదవ సామాజిక వర్గానికి కేటాయించాలని విజ్ఞప్తి చేశారు.అలాగే తన హక్కులను హరించే ప్రయత్నాలు కొనసాగితే పార్టీ అధిష్టానం దృష్టికి తీసుకెళ్తానని, అవసరమైతే పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తానని ఎమ్మెల్యే మందుల సామేలు హెచ్చరించారు. నేను ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత 32 కోట్లతో బిక్కేరు వాగు పై ఆరు చెక్ డ్యాంలను పూర్తిచేస్తే నేడు సుమారు 12 వేల ఎకరాల సాగు భూమి సస్యశ్యామలం అయ్యిందని తెలిపారు. నియోజకవర్గ వ్యాప్తంగా సుమారు 170 కోట్లతో సీసీ రోడ్లు వేయించినట్లు తెలిపారు. 30 గ్రామాలకు నూతన గ్రామపంచాయతీ బిల్డింగులను నిర్మించినట్లు తెలిపారు. సుమారు 200 కోట్లతో ఇంటిగ్రేటెడ్ పాఠశాల, తిరుమలగిరి మండల కేంద్రంలో జూనియర్ కాలేజీ, 16 కోట్లతో తుంగతుర్తి మెయిన్ రోడ్డు మంజూరు చేయించినట్లు తెలిపారు. తిమ్మాపురం నుండి వెంకేపల్లి గ్రామం వరకు 18 కోట్లతో డబల్ రోడ్డు వేయించినట్లు తెలిపారు. అదేవిధంగా మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి ఆధ్వర్యంలో భుదాని గాని కాలువ ను మంజూరు చేయించినట్లు తెలిపారు.ఈ సమావేశంలో తిరుమలగిరి కాంగ్రెస్ పార్టీ మండల కమిటీ అధ్యక్షుడు సుంకరీ జనార్ధన్ తో పాటు 8 మండలాల అధ్యక్షులు, పిఏసిహెచ్ చైర్మన్లు, మున్సిపల్ కౌన్సిలర్లు వివిధ గ్రామాల సర్పంచులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## కల్తీ ఆహారంపై ఉక్కుపాదం

**- గరిడేపల్లిలో బేకరీ సీజ్ -- రెండు చోట్ల జరిమానాలు**





**గరిడేపల్లి,జూలై 24 (ప్రజా జ్యోతి):** గరిడేపల్లి మండలంలో ఫుడ్ సేఫ్టీ అధికారులు,పోలీసులు సంయుక్తంగా నిర్వహించిన తనిఖీల్లో నిబంధనలు ఉల్లంఘించిన బేకరీలు,దాబాపై చర్యలు తీసుకున్నారు.కీతవారిగూడెం లోని ఫేమస్ బేకరీకి ఫుడ్ సేఫ్టీ లైసెన్స్ లేకపోవడంతో రూ.5 వేల జరిమానా విధించారు.గరిడేపల్లి లోని పంజాబీ ఫ్యామిలీ దాబా లో అపరిశుభ్ర వాతావరణంలో ఆహార పదార్థాలు తయారు చేస్తున్నట్లు గుర్తించి రూ.2 వేల జరిమానా విధించారు.అనంత రం గరిడేపల్లి లోని ఫేమస్ బేకరీలో గడువు ముగిసిన ఆహార పదార్థాల వినియోగం, అపరిశుభ్ర నిర్వహణ,నిబంధనల ఉల్లంఘనలను గుర్తించిన అధికారులు బేకరీని సీజ్ చేసి రూ.5 వేల జరిమానా విధించారు.ఈ సందర్భంగా ఫుడ్ సేఫ్టీ అధికారి ప్రభాకర్,ఎస్సై బత్తిని శ్రీకాంత్ గౌడ్ మాట్లాడుతూ,ఆహార వ్యాపారులు తప్పనిసరిగా ఫుడ్ సేఫ్టీ నిబంధనలు పాటించాలని,ఉల్లంఘనలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## రోడ్డు ప్రమాదాలు తగ్గించడమే ప్రధాన లక్ష్యం

**ఎన్ హెచ్ 167 పై బ్లాక్ స్పాట్లపై ప్రత్యేక దృష్టి**

**ఎస్ఐ శ్రీకాంత్ గౌడ్**




**గరిడేపల్లి,జూలై 24(ప్రజా జ్యోతి):** రోడ్డు ప్రమాదాలు తగ్గించడమే ప్రధాన లక్ష్యమని ఎస్ఐ శ్రీకాంత్ గౌడ్ అన్నారు.శుక్రవారం గరిడేపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని జాతీయ రహదారి (ఎన్‌హెచ్-167)పై గుర్తించిన ప్రమాదకర ప్రాంతాలను (బ్లాక్ స్పాట్లు)ఎస్ఐ శ్రీకాంత్,నేషనల్ హైవేస్ ఆర్ అండ్ బి అసిస్టెంట్ ఇంజనీర్ నవీన్ తో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు.”పోలీస్ స్టేషన్ పరిధిలోని మూడు బ్లాక్ స్పాట్లను పరిశీలించిన అధికారులు,ప్రమాదాల నివారణకు చేపట్టాల్సిన చర్యలపై చర్చించారు.ఈ సందర్భంగా ఎస్ఐ శ్రీకాంత్ మాట్లాడుతూ, రహదారులపై వాహనదారుల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. గుర్తించిన బ్లాక్ స్పాట్లలో తాత్కాలిక, శాశ్వత నివారణ చర్యలను వేగంగా అమలు చేస్తామని చెప్పారు. సంబంధిత ఎన్‌హెచ్ఏఐ అధికారుల సమన్వయంతో రోడ్డు నిర్మాణ లోపాలను సరిదిద్దడంతో పాటు, హెచ్చరిక బోర్డులు, స్పీడ్ నియంత్రణ చర్యలు, ఇతర భద్రతా ఏర్పాట్లను త్వరలో పూర్తి చేస్తామని వెల్లడించారు.వాహనదారులు వేగ నియంత్రణ పాటించడం, ట్రాఫిక్ నిబంధనలను తప్పనిసరిగా అనుసరించడం ద్వారా ప్రమాదాలను నివారించవచ్చని ఎస్ఐ సూచించారు. పోలీసులకు సహకరించి సురక్షిత ప్రయాణానికి ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.ఈ పరిశీలనలో నేషనల్ హైవేస్ ఆర్అండ్‌బీ ఏఈ నవీన్,పోలీసు అధికారులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.